1 St Happy Work Anniversary. Year

షణ్ముఖ
SHANMUKHAVELUGU
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF PEN RK

సంపుటి : 2 సంచిక : 270 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 08 సెప్టెంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 270 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 08 September 2025 PAGES : 8 PRICE : 3/-

## భారత్‌పై మళ్లీ నోరుపారేసుకున్న నవారో.. ఫ్యాక్ట్ చెక్ చేసి తిప్పికొట్టిన 'ఎక్స్'




(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 07)

రష్యాతో భారత్ కొనసాగిస్తున్న విధానాలపై ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో పదే పదే నోరుపారేసుకుంటున్నారు. అయితే.. ఆయన ఆరోపణలు అబద్ధమని ఎక్స్ తన ఫ్యాక్ట్ చెక్ చేసి తిప్పికొట్టింది. అయినప్పటికీ.. నవారో తన వ్యాఖ్యలను సమర్థించుకోవడం గమనార్హం.

'భారత్ అత్యధిక సుంకాలు విధించడం వల్ల అమెరికా ఉద్యోగాలు దెబ్బతింటున్నాయి. లాభం కోసమే ఆ దేశం రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోంది. ఉక్రెయిన్‌తో మాస్కో చేస్తున్న యుద్ధాన్ని పోషిస్తోంది. యుద్ధంలో ఇరుదేశాల ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు' అని నవారో ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. ఈ పోస్టుపై 'ఎక్స్' ఫ్యాక్ట్ చెక్ చేసి.. ఆ వ్యాఖ్యలను కొట్టిపారేసింది. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తోంది ఇంధన భద్రత కోసమేనని పేర్కొంది. ఆ దేశం ఎలాంటి ఆంక్షలను ఉల్లంఘించడంలేదని స్పష్టం చేసింది. యూఎస్ కూడా రష్యా నుంచి వస్తువులు దిగుమతి చేసుకుంటున్న విషయాన్నీ ప్రస్తావించింది. నవారో వ్యాఖ్యలు కపటమైనవిగా పేర్కొంది. ఈ ఫ్యాక్ట్ చెక్‌పై నవారో భగ్గుమన్నారు. ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ పై కూడా ఆయన విరుచుకుపడ్డారు. 'ఎక్స్' నిర్వహించిన ఫ్యాక్ట్ చెక్ ఒక చెత్తగా అభివర్ణించారు.

భారత్ లాభపేక్ష కోసమే రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుందంటూ తన ఆరోపణలను సమర్థించుకున్నారు. ఉక్రెయిన్ భూభాగాన్ని మాస్కో ఆక్రమించక ముందు.. ఈ కొనుగోళ్లు జరగలేదన్నారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్ ప్రజలను చంపడం, అమెరికన్ల ఉద్యోగాలు తీసుకోవడం -మిగతా 2లో



# 'ఆంధ్రాప్రెన్యూర్స్' అదరహో అనిపించాలి

మన ఉత్పత్తుల్ని అంతర్జాతీయ బ్రాండ్లుగా మార్చాలి

యువ పారిశ్రామికవేత్తలకు చంద్రబాబు పిలుపు

యువ పారిశ్రామికవేత్తలతో సమావేశంలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 07)

రాష్ట్రానికి చెందిన యువ పారిశ్రామికవేత్తలు కొత్త రంగాల్లోకి అడుగుపెట్టి మన సత్తా చాటాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ప్రభుత్వ విధానాలను వినియోగించుకుని అంతర్జాతీయ స్థాయికి మన సంస్థలు, ఉత్పత్తుల్ని తీసుకెళ్లాలని, 'ఆంధ్రా ప్రెన్యూర్స్' అనే పేరు నిలబెట్టాలని పిలుపునిచ్చారు. ఉండవల్లి నివాసంలో శనివారం ఆంత్రప్రెన్యూర్స్ ఆర్గనైజేషన్‌కు చెందిన పలువురు యువ పారిశ్రామికవేత్తలతో సీఎం సమావేశమయ్యారు. 'రాష్ట్రంలో వివిధ రంగాల్లో అపారమైన అవకాశాలున్నాయి. అగ్రి ప్రాసెసింగ్, పర్యాటకం, డిఫెన్స్, స్పేస్, ఎలక్ట్రానిక్స్, లాజిస్టిక్స్ ఇలా వేర్వేరు రంగాల్లో ఉన్న అవకాశాల్ని వినియోగించుకోండి. విశాఖ- చెన్నై మధ్య నాలుగు లేన్ల రైల్వేలైన్ ప్రాజెక్టుతో ఈ ప్రాంత రూపురేఖలు పూర్తిగా మారతాయి. భవిష్యత్తులో అమరావతి-హైదరాబాద్- బెంగళూరు- చెన్నై దేశంలోనే అతిపెద్ద కారిడార్‌గా మారుతుంది. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. ఆయా పరిశ్రమలకు తగ్గట్టు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఆయా దేశాల పేర్లను సూచించేలా పార్కులతో సుందరీకరణ చేపడుతున్నాం' అని చంద్రబాబు పేర్కొన్నారు.

## ఏసీ గదుల్లో కూర్చొని అమరావతిపై కొందరి దుష్ప్రచారం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 07)

కొందరు ఏసీ గదుల్లో కూర్చొని అమరావతిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి నారాయణ



విమర్శించారు. రాజధాని పరిధిలోని నేలపాడులో గెజిటెడ్ అధికారుల ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. పనుల పురోగతిపై సీఆర్‌డీఏ ఇంజినీర్లు, గుత్తేదారు సంస్థ ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఇళ్ల నిర్మాణం, మౌలిక వసతుల కల్పనను వేగవంతం చేయాలని సూచించారు.

"అమరావతి మునిగిపోయిందని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు. అబద్ధాలు మాట్లాడితే ప్రజలే ఛీకొడతారు. రాజధాని నిర్మాణానికి మిగతా భూమిని భూసేకరణ ద్వారా తీసుకునేందుకు సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. భూసేకరణ కంటే భూసమీకరణ -మిగతా 2లో

## యూరియా అంశంపై 9న రాష్ట్రవ్యాప్త నిరసన: బొత్స

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 07)

యూరియా అంశంలో రైతులు పడుతున్న ఇబ్బందులపై వైకాపా నిరసన కార్యక్రమాలు చేపడుతుందని



శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్య నారాయణ అన్నారు. విశాఖలోని క్యాంప్ కార్యా లయంలో మీడియాతో ఆయన మాట్లాడారు. "ఈనెల 9న రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపడతాం. భాజపా పాలిత రాష్ట్రాల్లో రాని ఇబ్బంది ఏపీలోనే ఎందుకు ఉంది? రైతులకు యూరియా అందడం లేదు. సంబంధిత శాఖ మంత్రి పరిస్థితిని సమీక్షించాలి. రుషికొండ ప్యాలెస్‌ను ప్రభుత్వ భవనంగా వినియోగించాలి. ఆదాయం నష్టపోతుంటే ప్రజా వేలం వేయాలి. స్టీల్ ప్లాంట్ అంశంపై అసెంబ్లీలో మాట్లాడతాం" అని బొత్స అన్నారు.

## ఐటీ సంస్థలను కాపాడుకుంటాం.. అమెరికాతో కలిసి పనిచేస్తున్నాం

కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 07)

దాదాపు 300 బిలియన్ డాలర్ల విలువైన భారత ఐటీ పరిశ్రమ వృద్ధిని కాపాడేందుకు అమెరికా తో కలిసి పనిచేస్తున్నామని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. ఆయన ఓ ఆంగ్ల వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు. అమెరికాలో ట్రంప్ సర్కారు భారత ఐటీ ఔట్‌సోర్సింగ్ సంస్థలను లక్ష్యంగా చేసుకోవచ్చనే భయాలు వ్యాపిస్తున్న వేళ ఈ ప్రకటన రావడం గమనార్హం. ఈ విషయంలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు, ఇతర సర్వీస్ ఆపరేషన్లను భారత్‌లో నిర్వహిస్తున్న బహుళజాతి సంస్థలతో టచ్‌లో ఉన్నట్లు పేర్కొన్నారు. మరోవైపు అమెరికా, ఐరోపా, జపాన్, ఆసియా దేశాల ప్రభుత్వాలతోనూ మాట్లాడుతున్నట్లు చెప్పారు. అదే సమయంలో కేవలం ఐటీ రంగంపైనే ఆధారపడకుండా.. -మిగతా 2లో

## రబీ నుంచి పకడ్బందీగా ఎరువుల పంపిణీ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 07)

రానున్న రబీ సీజన్‌లో వెబ్‌ల్యాండ్, ఈ-క్రాప్ అనుసంధానంతో, రైతుల ఆధార్‌కార్డుల ప్రాతిపదికన ఎరువులు సరఫరా చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఎవరెంత పంట వేశారో.. ఈ-క్రాప్ నమోదుతో తెలుసుకొని ఆ మేరకు ఎరువులు ఇచ్చే వ్యవస్థ ఏర్పాటు కావాలని, అవసరమైతే డేటా అనుసంధానం చేయాలని సూచించారు. ఇప్పటి నుంచే ఇందుకు సమాయత్తం కావాలన్నారు. రాష్ట్రంలో ఎరువుల సరఫరా, లభ్యతపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, వ్యవసాయ అధికారులతో చంద్రబాబు శనివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయి నుంచి తెప్పించుకున్న సమాచారంతో అధికారులు ఇచ్చే నివేదికల్ని సరిపోల్చి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎరువుల సరఫరా సజావుగా సాగుతోందని, డిమాండ్ మేరకు రైతులకు అందిస్తున్నట్లు అధికారులు వివరించారు. "జిల్లా కలెక్టర్ నుంచి గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగి వరకూ క్షేత్రస్థాయిలో -మిగతా 2లో

## లోపభూయిష్టమైన చట్టాలవల్లే కోర్టుల్లో కేసులు పెరుగుతున్నాయ్

కార్యనిర్వాహక వ్యవస్థ సహజ న్యాయ సూత్రాలను పాటించాలి

సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ స్పష్టీకరణ

కాంక్లేవ్‌లో ప్రసంగిస్తున్న జస్టిస్ ఎన్.వి.రమణ




(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 07)

తొందరపాటుతో చేస్తున్న లోపభూయిష్టమైన చట్టాలవల్లే కోర్టుల్లో కేసులు పెరుగుతున్నాయని సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ అభిప్రాయపడ్డారు. చట్టాలను లోపరహితంగా తీర్చిదిద్దడానికి భాగస్వాములందరితో సంప్రదించాలని సూచించారు. దురదృష్టవశాత్తూ ఇటీవలి కాలంలో ఈ కసరత్తు తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. 'క్షేత్రస్థాయి వాస్తవాలు, రాజ్యాంగ సవరణలు, -మిగతా 2లో

## భారత్-అమెరికాలది ప్రత్యేక బంధం

నరేంద్ర మోదీ గొప్ప ప్రధాని

ఆయన ఇప్పుడు చేస్తున్న పనులేనచ్చట్లేదు: ట్రంప్

అమెరికా అధ్యక్షుడి సానుకూల దృక్పథం అభినందనీయం: మోదీ



(షణ్ముఖ వెలుగు,ఢిలీ, సెప్టెంబర్ 07)

చైనా చీకటి వలయంలో భారత్ చిక్కుకుపోయిందని శుక్రవారం విమర్శలు చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొన్ని గంటల్లోనే స్వరం మార్చారు. శనివారం ఆయన వైట్‌హౌస్‌లో మాట్లాడుతూ.. భారత్, అమెరికా మధ్య బంధం -మిగతా 2లో

## ఐదు వైద్య కళాశాలలూ పూర్తి చేయలేని జగన్

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 07)



తన ప్రభుత్వంలో 17 వైద్య కళాశాలలు పూర్తి చేసేశానంటూ గొప్పలు చెబుతున్న మాజీ సీఎం జగన్.. వాటిలో ఐదు కూడా పూర్తి చేయలేదని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ధ్వజమెత్తారు. మౌలిక వసతులు కల్పించకుండానే వాటిని హడావుడిగా తెరిచారని దుయ్యబట్టారు. జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలోని వైద్యకళాశాలలో ఇంకా రూ.168 కోట్ల విలువైన పనులు పెండింగ్‌లో ఉన్నాయని, 40 శాతానికి పైగా బోధనా సిబ్బంది కొరత -మిగతా 2లో

## భారత్‌పై మళ్లీ నోరుపారేసుకున్న నవారో.. ఫ్యాక్ట్ చెక్ చేసి తిప్పికొట్టిన ‘ఎక్స్’

ఆపాలంటూ పిచ్చి ప్రేలాపణలు చేశారు. దీనిపై కూడా ‘ఎక్స్’ ఫ్యాక్ట్ చెక్ చేసింది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడం భారత్ సొంత నిర్ణయమని, అది ఎలాంటి చట్టాలను ఉల్లంఘించలేదని పేర్కొంది. చమురు కొనుగోలు చేయొద్దంటూ భారత్‌పై ఒత్తిడి తెస్తూనే.. అమెరికా రష్యా నుంచి యురేనియం వంటి వాటిని దిగుమతి చేసుకుంటోందని తెలిపింది. యూఎస్ ద్వంద్వ ప్రమాణాలకు ఇది అద్దంపడుతోందని మండిపడింది.

భారత ఉత్పత్తుల దిగుమతులపై అమెరికా 50 శాతం సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ టారిఫ్‌లను కొందరు అమెరికా విశ్లేషకులు తప్పుపట్టగా.. పీటర్ నవారో, బెసెంట్ వంటి వారు మాత్రం భారత్‌ను ఉద్దేశిస్తూ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. కొన్ని వర్గాలను లక్ష్యంగా చేసుకుని నవారో ఇటీవల చేసిన వ్యాఖ్యలను భారత్ ఖండించింది. ఆయన మాటలు తప్పుదారి పట్టించేవిగా ఉన్నాయని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.

## ఏసీ గదుల్లో కూర్చొని అమరావతిపై కొందరి దుష్ప్రచారం

వల్ల రైతులకు ఎక్కువ లాభం. గెజిటెడ్ అధికారులకు 14 టవర్స్‌లో 1,440 ఇళ్ల నిర్మాణం జరుగుతోంది. టైప్-1లో 384 ఇళ్లు, టైప్-2లో 336 ఇళ్లు నిర్మిస్తున్నాం. గ్రూప్-డి అధికారుల కోసం 720 ఇళ్లు నిర్మిస్తున్నాం. డిసెంబర్ 31 లోగా అన్ని టవర్లు పూర్తి చేస్తాం. అమరావతిలో రోడ్లు, డ్రెయిన్ల పనులు వేగంగా జరుగుతున్నాయి. ఫిబ్రవరి నాటికి నిర్మాణం పూర్తి చేసి అధికారులకు అప్పగిస్తాం. ఐఏఎస్ అధికారుల టవర్ల నిర్మాణం దాదాపు పూర్తయింది. ట్రంక్ రోడ్డు, లేఅవుట్ రోడ్లు, ఐకానిక్ టవర్ల పనులు జరుగుతున్నాయి” అని నారాయణ వివరించారు.

## లోపభూయిష్టమైన చట్టాలవల్లే కోర్టుల్లో కేసులు పెరుగుతున్నాయ్

చట్టాల ప్రభావాలను ఎప్పటికప్పుడు అంచనా వేయాల్సి ఉంది. చట్టాలు అమల్లోకి వచ్చిన దశాబ్దాల తర్వాతైనా ఏ సవరణలు నిజంగా ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకొచ్చాయన్న అంశాన్ని నిపుణులు, మేధావులు విశ్లేషించాలి.

దీనిద్వారా ఆ మార్పులు కేవలం లాంఛనప్రాయంగానే ఉన్నాయా.. వ్యవస్థ ఉద్దేశాన్ని నెరవేర్చాయా.. వాటిని తదుపరి సవరించాల్సిన అవసరం ఉందా.. అని నిర్ధారించుకోవాల్సి ఉంది’ అని అభిప్రాయపడ్డారు. తమిళనాడులోని కట్టన్‌కులత్తూర్‌లో ఉన్న ఎస్ఆర్ఎం స్కూల్ ఆఫ్ లాలో శనివారం ‘లెక్స్‌పోజియం 2025- ద క్రాడిల్ ఫర్ ఫ్యూచర్ జ్యూరిస్ట్స్’ పేరుతో నిర్వహించిన జాతీయ కాంక్లేవ్‌లో ఆయన కీలకోపన్యాసం చేశారు. ఈ కాంక్లేవ్‌లో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కరోల్, మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యు.యు.లలిత్, సీనియర్ న్యాయవాది, ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ పాల్గొన్నారు.

మౌలిక వసతుల బాధ్యత ప్రభుత్వాలదే..

న్యాయ వ్యవస్థలో మౌలిక వసతులను బలోపేతం చేసి ప్రజల అవసరాలను తీర్చేలా కోర్టులను మలచాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని జస్టిస్ ఎన్.వి.రమణ స్పష్టం చేశారు. ‘సకాలంలో ఖాళీలను భర్తీ చేసి, ప్రాసిక్యూటర్లను నియమించడంపైనే న్యాయ వ్యవస్థ సమర్థత ఆధారపడి ఉంటుంది. మనం ఇప్పుడు పరిపాలనా జోక్యం అతిగా ఉన్న కాలంలో నివసిస్తున్నాం. పేలవంగా రూపొందించిన అతి నిబంధనలు ఎక్కువ వివాదాలను సృష్టిస్తున్నాయి. ఈ సంస్కృతే కేసుల పెండింగ్ భారాన్ని పెంచుతోంది. ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు కార్యనిర్వాహక వ్యవస్థ సహజ న్యాయ సూత్రాలను పాటించాలి. లేదంటే ప్రజలకు కోర్టులను ఆశ్రయించడం మినహా మరో గత్యంతరం ఉండదు’ అని పేర్కొన్నారు.

ప్రాసిక్యూషన్లకు స్వతంత్రత కల్పించాలి

‘ప్రస్తుత నేర న్యాయ వ్యవస్థలో విచారణ ప్రక్రియే శిక్షగా మారింది. దీన్ని సరిదిద్దడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నుంచే సంస్కరణలు మొదలుపెట్టాలి. వారికి సంపూర్ణ స్వతంత్రతనిచ్చి కోర్టులకే జవాబుదారీగా ఉండేలా చూడాలి. తప్పులకు పోలీసులనూ జవాబుదారీ చేయాలి. లేదంటే తప్పుగా, నిదానంగా జరిగే దర్యాప్తులు అమాయక ప్రజల అనవసర నిర్బంధానికి దారితీస్తాయి. స్వాతంత్ర్యోద్యమ కాలంలో గాంధీ, నెహ్రూ, అంబేద్కర్, టంగుటూరి ప్రకాశం, పటేల్, సి.రాజగోపాలాచారి.. వలస పాలకుల అన్యాయానికి వ్యతిరేకంగా దేశాన్ని జాగృతం చేశారు. న్యాయవాదులైన వీరంతా దేశం కోసం నిర్వహించిన పోరాటంలో తమ స్వేచ్ఛను త్యాగం చేశారు.

స్వాతంత్ర్యానంతరం రాజ్యాంగ రచన, శాసన వ్యవస్థల రూపకల్పనలోనూ న్యాయవాదులు కీలకపాత్ర పోషించారు. న్యాయ వ్యవస్థపై ఉన్న గురుతర బాధ్యతను వారి వారసత్వం గుర్తు చేస్తోంది. కానీ ప్రస్తుత రోజుల్లో శాసన వ్యవస్థలోకి కొద్దిమంది న్యాయవాదులే

## మొదటిపేజీ తరువాయి

ప్రవేశిస్తున్నారు. ప్రస్తుతం ఎదుటివారి దురదృష్టాన్ని లాభదాయకంగా మార్చుకుంటున్నారన్న విమర్శలు ఎదురవుతున్నాయి. ఫీజు కోసం వాళ్లు ఒక కారణాన్ని సృష్టిస్తారని.. ఎంత చెడులోనైనా మెరిట్స్‌ను, ఎంత మంచిలోనైనా లోపాలను చూపుతారని, 5 రూకలు ఈ రోజు నేరస్థుణ్ని సృష్టిస్తే.. పది రూకలు రేపు వారి మరకను చెరిపేస్తాయన్న నానుడి ఉంది. న్యాయవాదులు ఆర్థిక ప్రయోజనాలకు అతీతంగా పనిచేయాలి’ అని జస్టిస్ ఎన్.వి.రమణ సూచించారు.

వైవిధ్యానికి ప్రాధాన్యమివ్వాలి

‘ధర్మాసనాల్లో వైవిధ్యం, సమ్మిళితం ఉండాలి. 75 ఏళ్ల సుప్రీంకోర్టు చరిత్రలో ఇప్పటివరకూ 11 మంది మహిళలే న్యాయమూర్తులు కాగలిగారు. మన వ్యవస్థలు మన సామాజిక స్వరూపాన్ని ప్రతిబింబించాలి. మనకు గొప్ప రాజ్యాంగం ఉన్నా రాజ్యాంగ వ్యవస్థ సమర్థంగా పనిచేయడం లేదు. దాన్ని సరిగా అమలు చేసేలా కృషి చేసి... రాజ్యాంగం లక్ష్యాలను నెరవేర్చేందుకు ప్రయత్నించాలి’ అని జస్టిస్ ఎన్.వి.రమణ పిలుపునిచ్చారు.

## ఐదు వైద్య కళాశాలలూ పూర్తి చేయలేని జగన్

ఉందని తెలిపారు. 17 వైద్య కళాశాలల నిర్మాణానికి రూ.8,480 కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా.. కేవలం రూ.1,451 కోట్లనే వెచ్చించారన్నారు. వీటిలోనూ రూ.970 కోట్లు కేంద్రమే ఇచ్చిందని గుర్తుచేశారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో శనివారం పట్టాభిరామ్ విలేకరులతో మాట్లాడారు. “రాష్ట్రంలో పది వైద్య కళాశాలల్ని పీపీపీ విధానంలో అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఫేజ్-1 కింద మార్కాపురం, మదనపల్లె, పులివెందుల, ఆదోని కళాశాలల్ని ఎంపిక చేసింది. వైకాపా ప్రభుత్వం మార్కాపురం కళాశాల నిర్మాణానికి రూ.90 కోట్లు వెచ్చించి కేవలం 19 శాతం పనులే పూర్తి చేసింది. ఇంకా రూ.440 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంది. అలాగే మదనపల్లె, ఆదోని కళాశాలల్లో 17 శాతం పనులే పూర్తయ్యాయి. ఈ రెండింటికీ ఇంకా రూ.856 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంది” అని పట్టాభిరామ్ తెలిపారు. ఈ నాలుగు కళాశాలలకు సంబంధించే రూ.1,464 కోట్ల విలువైన పనుల్ని జగన్ పెండింగ్‌లో పెట్టారని, దీనికి ఆయన ఏం సమాధానం చెబుతారంటూ నిలదీశారు. ఏపీఎంఈఆర్‌సీ చట్టం-2021 చేసి ప్రభుత్వ వైద్యకళాశాలల్లో ‘సెల్ఫ్ సస్టెయినబుల్ ఫైనాన్షియల్’ విధానం పేరుతో మేనేజ్‌మెంట్ కోటా ప్రవేశపెట్టింది మీరు కాదా? అని జగన్‌ను పట్టాభిరామ్ నిలదీశారు.

ఛారిటబుల్ ట్రస్టు ద్వారా నిర్వహణ..

పీపీపీ విధానంలో 10 వైద్య కళాశాలలు అభివృద్ధి చేయడమంటే వాటిని ప్రైవేటుపరం చేయడం కాదని పట్టాభిరామ్ స్పష్టం చేశారు. “ఈ కళాశాలల నిర్వహణకు ముందుకొచ్చే వారు ఛారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేయాలి. లేకపోతే సెక్షన్-8 కంపెనీ పెట్టి లాభాపేక్ష లేకుండా ఆసుపత్రుల్ని నిర్వహించాలి. దోచిపెట్టే ఆలోచనే ఉంటే ఇలాంటి నిబంధనలు పెడతామా? దీన్నిబట్టే కూటమి ప్రభుత్వ నిజాయతీని అర్థం చేసుకోవచ్చు. ఉన్నత ప్రమాణాలతో కళాశాలల్ని ఏర్పాటు చేసి.. విద్యార్థులకు లబ్ధి చేకూర్చాలన్నదే మా లక్ష్యం” అని పట్టాభిరామ్ తెలిపారు.

## భారత్-అమెరికాలది ప్రత్యేక బంధం

చాలా ప్రత్యేకమైం దని పేర్కొన్నారు. దాని గురించి ఆందోళన చెందనక్కర్లేదని తెలిపారు. ప్రధాని మోదీని ప్రశంసలతో ముంచెత్తారు. ఆయన గొప్ప ప్రధానమంత్రి అని కొనియాడారు. మోదీకి తానెప్పుడూ స్నేహితుడినేనని, అయితే ప్రస్తుతం ఆయన చేస్తున్న పనులు తనకు నచ్చడం లేదని అన్నారు. చైనాకు భారత్ దగ్గరవ్వడానికి ఎవరు కారణమని అడిగిన ప్రశ్నకు ట్రంప్ సమాధానమిస్తూ.. “రష్యా నుంచి అధిక స్థాయిలో చమురు కొనుగోలు చేయడం నాకు చాలా నిరాశ కలిగించింది. అది వాళ్లు(భారత్) తెలుసుకోవాలి. అందుకే 50% సుంకాలు విధించాను. అయితే మోదీతో నాకు సత్సంబంధాలు ఉన్నాయి. ఆయన చాలా గొప్ప వ్యక్తి” అని ప్రశంసించారు.

నిన్న మొన్నటివరకు భారత్‌పై తీవ్రంగా విమర్శలు చేసిన ట్రంప్ ఒక్కసారిగా సానుకూల వ్యాఖ్యలు చేయడం గమనార్హం. వైట్‌హౌస్‌లో శనివారం ఈ వ్యాఖ్యలు చేసేముందు కూడా ట్రంప్ తన సొంత సామాజిక మాధ్యమం ‘ట్రూత్’లో భారత్, రష్యాలను అమెరికా కోల్పోయిందని, అవి రెండూ చైనా చీకటి వలయంలో చిక్కుకున్నాయని అన్నారు.

ఇరు దేశాలది వ్యూహాత్మక భాగస్వామ్యం: మోదీ

ట్రంప్ వ్యాఖ్యలపై మోదీ ‘ఎక్స్’ వేదికగా స్పందించారు. ట్రంప్ భావాలను భారత్, అమెరికా సంబంధాలపై ఆయన సానుకూల దృక్పథాన్ని అభినందిస్తున్నానని అన్నారు. రెండు దేశాల మధ్య భవిష్యత్తు వైపు సాగే సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం ఉందని తెలిపారు. భారత్-అమెరికా సంబంధాలపై విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ కూడా మాట్లాడారు. అమెరికాతో భాగస్వామ్యానికి మోదీ అధిక ప్రాధాన్యతనిస్తారని వ్యాఖ్యానించారు. ట్రంప్‌తో ఆయనకు బలమైన వ్యక్తిగత సంబంధాలు ఉన్నాయన్నారు.

ఉక్రెయిన్ యుద్ధం ఆపడం నా వల్ల కావడం లేదు: ట్రంప్

రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపడం సులభమనుకున్నానని, కానీ అది అత్యంత క్లిష్టమైన ఘర్షణ అని ట్రంప్ పేర్కొన్నారు. “గత 7 నెలల కాలంలో 7 అతిపెద్ద యుద్ధాలను ఆపాను. 31 ఏళ్లుగా కొనసాగుతున్న ఓ ఘర్షణ ముగియడం అసాధ్యమని అందరూ అనుకున్నారు. కానీ నేను రెండు గంటల్లోనే దాన్ని ముగించాను. 35-37 ఏళ్లుగా జరుగుతున్న సుదీర్ఘ యుద్ధాలనూ ఆపేశాను. పుతిన్‌తో నాకు స్నేహబంధం ఉంది. అందువల్ల మాస్కో-కీవ్ యుద్ధాన్ని ముగించడం చాలా తేలికనుకున్నా. కానీ అదంత సులభం కాదు” అని పేర్కొన్నారు.

## ఐటీ సంస్థలను కాపాడుకుంటాం.. అమెరికాతో కలిసి పనిచేస్తున్నాం

ప్రభుత్వం ఎలక్ట్రానిక్స్, తయారీ రంగాలను ప్రోత్సహించేందుకు వేగంగా చర్యలు చేపడుతోందన్నారు. ఇటీవల కాలంలో స్మార్ట్ ఫోన్ల మార్కెట్‌లో భారత్ వాటా పెరిగిందన్నారు.భారత ఐటీ సేవల రంగంలో దాదాపు 5.67 మిలియన్ల మంది ఉద్యోగాలు చేస్తున్నారు. అంతేకాదు.. ఈ రంగం దేశానికి చెప్పుకోదగ్గ స్థాయిలో ఎగుమతి ఆదాయాన్ని తెచ్చిపెడుతోంది. భారత్ సంస్థలకు ఐటీ ఔట్ సోర్సింగ్ చేయడంపై ట్రంప్ సర్కారు ఆంక్షలు విధించే అవకాశం ఉన్నట్లు బలంగా ప్రచారం జరుగుతోంది.ఈ ఏడాది భారత్‌లో టెక్నాలజీ అత్యధిక వృద్ధి రేటు నమోదు చేయనుంది. అధిక భాగం ఇంజినీరింగ్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, గ్లోబల్ కెపాసిటీ సెంటర్ల పెరుగుదల దీనికి కారణం కానున్నట్లు నాస్కామ్ నివేదిక వెల్లడించింది.

కాల్ సెంటర్లకు ట్రంప్ ముప్పు..!

అమెరికా లోని ట్రంప్ కార్యవర్గం భారత్‌కు చెందిన ఐటీ ఎగుమతి, కాల్‌సెంటర్లపై టారిఫ్‌లు విధించవచ్చని ప్రచారం జరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న అస్థిరత కారణంగా ఐటీ రంగం ఇప్పటికే ఒడుదొడుకులను ఎదుర్కొంటోంది.

ఇటీవల కాలంలో తరచూ భారత్‌పై విషం కక్కుతున్న ట్రంప్ సలహాదారు పీటర్ నవారో ఓ పోస్టును షేర్ చేశారు. దీనిలో విదేశాలకు ఔట్ సోర్సింగ్ చేయడంపై భారీగా టారిఫ్‌లు విధించాలని కోరారు. ఐటీ రంగానికి అమెరికా అత్యంత కీలకమైంది. అత్యధిక ఆదాయాలు ఆ రంగం నుంచే లభిస్తాయి. ట్రంప్ కార్యవర్గం ఎలాంటి సేవలపై టారిఫ్‌లు విధించే అవకాశం ఉందన్నదానిపై స్పష్టత లేదు. రాజకీయ వ్యాఖ్యాత లారా లూమర్ కూడా ఇటీవల కాలంలో తరచూ ఐటీ కాల్ సెంటర్ల లక్ష్యంగా వ్యాఖ్యలు చేస్తున్నారు. అమెరికా టారిఫ్‌లు విధిస్తే.. అక్కడ ఐటీ ఆపరేషన్స్ తీవ్రంగా దెబ్బతింటాయని నిపుణులు చెబుతున్నారు. అయితే.. ట్రంప్ కార్యవర్గం ఈ దిశగా ఇప్పటి వరకు తమ నిర్ణయాన్ని ప్రకటించలేదు.

భారత్ ఐటీ రంగం ఆందోళన ఏమిటీ..?

ట్రంప్ కార్యవర్గం టారిఫ్‌లను విధిస్తే భారత్ సంస్థలకు ఇబ్బందులు తప్పవు. ఇప్పటికే ఆ దేశంలో భారీ పన్నులు చెల్లిస్తున్నాయి. దీనికి అదనంగా టారిఫ్‌లు విధిస్తే.. రెండుసార్లు పన్నుపోటు బారిన పడినట్లవుతుంది. దీనికి తోడు వీసా రూల్స్, స్థానికులను నియమించుకోవడంతో ఇప్పటికే అక్కడ కార్యకలాపాలు ఖరీదైన వ్యవహారంగా మారాయి.

భారత్ ఔట్‌సోర్సింగ్ రంగం విలువ 283 బిలియన్ డాలర్లకు పైగా ఉంటుంది. దీనిలో టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్, విప్రో వంటి సంస్థలు ఉన్నాయి. వీటి ఆదాయాల్లో 60 శాతం వరకు అమెరికా నుంచే లభిస్తోంది.

భారత్‌పై మళ్లీ నోరుపారేసుకున్న నవారో.. ఫ్యాక్ట్ చెక్ చేసి తిప్పికొట్టిన ‘ఎక్స్’

అంత ఈజీ కాకపోవచ్చు..

సరుకుల దిగుమతి మీద విధించినంత తేలిగ్గా ఐటీ దిగుమతులు, ఔట్ సోర్సింగ్‌పై టారిఫ్‌లు విధించలేరని నిపుణులు చెబుతున్నారు. ఈ రంగంలో దిగ్గజ సీఈవోలు మొత్తం ట్రంప్ కార్యవర్గంతో చాలా సన్నిహితంగా ఉంటారు. వారిలో చాలా మంది భారత్‌కు అనుకూలురు ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా వారి వ్యాపారాలు లాభదాయకంగా ఉండాలంటే.. భారత్ నుంచి నిపుణులను నియమించుకోవాల్సి ఉంటుంది. అవి హెచ్1బీ వీసాలతో అమెరికాకు రప్పించి లేదా.. రిమోట్ విధానంలో అయిన పనిచేయించుకోవాల్సి ఉంటుంది. పైగా ట్రంప్ ఇటువంటి నిర్ణయం తీసుకొంటే దానిని పాలసీగా కాకుండా.. భారత్‌కు పంపించే రాజకీయ సందేశంగా భావించాల్సి ఉంటుందని నిపుణులు అంటున్నారు.


## రబీ నుంచి పకడ్బందీగా ఎరువుల పంపిణీ

పర్యటించి ఎరువుల సరఫరా పరిశీలించాలి. ఆందోళన తొలగించి రైతుల్లో భరోసా కల్పించాలి” అని చంద్రబాబు అన్నారు. బాపట్ల, కృష్ణా, వైఎస్సార్ కడప జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో కొరత ఉందని.. ఇతర ప్రాంతాల నుంచి ఎరువులు తెప్పించి సమస్య పరిష్కరిస్తున్నట్లు ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు. “అన్ని జిల్లాల్లో కలిపి 77,396 టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయి. ఆదివారం కాకినాడ పోర్టుకు 15,000 టన్నులు రానున్నాయి. ఇవి కాక మరో పది రోజుల్లో 41 వేల టన్నులు అదనంగా రానున్నాయి” అని సీఎంకు అధికారులు వివరించారు.

# రైతు సమస్యల పై 9న జరిగే అన్నదాత పోరును జయప్రదం చేయండి

### వైసీపీ మండల అధ్యక్షుడు నన్నం పోతురాజు పిలుపు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 7)



రాష్ట్రంలో యూరియా కొరత ఉంటే దానికి తగ్గట్టుగా చర్యలు తీసుకుని ప్రణాళిక ప్రకారం రైతులకు ఎరువులు అందించాల్సిన ప్రభుత్వం తమకు ఏమి పట్టనట్లు కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని, దీనికి నిరసనగా తొమ్మిదో తేదీన కందుకూరు ఆర్డీవో కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో రైతు నిరసన కార్యక్రమం జరుగుతున్నదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉలవపాడు మండల అధ్యక్షులు నన్నం పోతురాజు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.రైతు సమస్యలపై జరిగే అన్నదాత పోరు కార్యక్రమంలో ఉలవపాడు మండల రైతులు, కూలీలు, రైతు పక్షవాదులు, వైసిపి నాయకులు, రైతు విభాగం నాయకులు, ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఉదయం 10 గంటలకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి రైతులు శాంతియుత ర్యాలీగా సబ్ కలెక్టర్ కార్యాలయం చేరుకుని వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు.

# జూనియర్ కళాశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 7)

పొదిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1976-78 ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వివిధ హోదాల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా, వ్యాపారులుగా, వివిధ రంగాల్లో స్థిరపడిన వారంతా తాము చదువుకున్న కాలేజీలో ఆత్మీయంగా కలుసుకున్నారు. ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను, గురువులు నేర్పిన పాఠాలను, చిన్న నాటి తీపి గుర్తులను వారు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాటి పూర్వ విద్యార్థులు మారుతి రాంప్రసాద్, మేడా చిన్న సుబ్బారావు, దోర్నాల వరలక్ష్మమ్మ, లక్ష్మణ్, శ్రీరాములు, ఓబులశెట్టి నాగేశ్వరరావుతో పాటు మరో 40 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com


షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక
ప్రకాశం

# సీనియర్ పాత్రికేయులు వలి సాహెబ్ సేవలు చిరస్మరణీయం

## ఘనంగా నివాళులర్పించిన మీడియా ప్రతినిధులు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, సెప్టంబర్ 7)

ప్రముఖ సీనియర్ పాత్రికేయులు (ప్రజాశక్తి) డాక్టర్ వలి సాహెబ్ మృతి పశ్చిమ ప్రాంత విలేకరులకు, పేద ప్రజలకు, కార్మిక సంఘాలకు తీరని లోటని, అయన చేసిన సేవలు మరువలేనివని నియోజకవర్గంలోని పలువురు సీనియర్ జర్నలిస్టులు, స్నేహితులు అన్నారు. వలి సాహెబ్‌తో జర్నలిస్టులు గడిపిన క్షణాలను గుర్తు చేసుకుంటూ నియోజకవర్గ జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఆదివారం యర్రగొండపాలెంలో వలి అన్న యాదిలో అనే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పట్టణంలోని మాచర్ల రోడ్డులో ఉన్న వలి సాహెబ్ వైద్యశాల నుండి ఆర్ అండ్ బి బంగ్లా వరకు జోహార్లు తెలుపుతూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. బంగ్లాలో ఏర్పాటు చేసిన సభలో తొలుత డాక్టర్ వలి సాహెబ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, సంతాపం తెలిపారు. అనంతరం పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ వలి సాహెబ్ సిపిఎం నాయకుడిగా పేద ప్రజల సమస్యలను పరిష్కరించటంలో కీలకపాత్ర పోషించారని, డాక్టర్ గా వైద్య సేవలు అందించి ఎంతో మంది ఎస్సి, ఎస్టీ, బిసి వర్గాల పేదలకు తక్కువ ఖర్చుతో చికిత్సలు అందించి మంచి పేరు తెచ్చుకున్నాడని కొనియాడారు. సమస్య ఉందని తన దగ్గరకు వచ్చిన వారికి ధైర్యం చెప్పి భరోసా కల్పిస్తూ చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పాలకరిస్తుంటాడని అన్నారు. కార్మికులకు ఏ ఇబ్బందులు వచ్చినా ముందు ఉండి వారి సమస్యలు పరిష్కరించి అండగా ఉండేవాడిని అన్నారు. జర్నలిస్టు వృత్తిలోకి నూతనంగా వచ్చిన ఎంతో మంది యువతను ప్రోత్సహిస్తూ, (తరువాయి 4లో...)

# వివాదాస్పదంగా మారిన వినాయక చవితి ఊరేగింపు వేడుక

## వైసీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సహా ఏడుగురు అరెస్టు, విడుదల

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 7)

వినాయక చవితి ఊరేగింపు వేడుక వివాదాస్పదంగా మారింది. వివరాల్లోకి వెళితే ఒంగోలు నగరంలోని 45వ డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీ నాలుగవ లైను రామాలయం గుడి వద్ద ఉన్న వినాయకుడి విగ్రహం నిమజ్జనం వేడుకలు ఆదివారం నాడు ఏర్పాటు చేశారు. నిమజ్జనం వేడుకల్లో యువకులు డిజె డాన్స్ లతో కర్నూలు రోడ్డు పై ఓవర్ బ్రిడ్జి వద్దకు చేరేసరికి ఇక్కడి వరకే పర్మిషన్ ఉందంటూ పోలీసులు అడ్డుకున్నారు. దీంతో యువకులు పోలీసుల మధ్య వాదోపవదనలు జరిగాయి. అనంతరం ఒకరి పై ఒకరు దాడులకు పాల్పడ్డారు.తాలూకా పోలీసులు రంగ ప్రవేశం చేసి వేమిరెడ్డి విక్రంరెడ్డి, సతీష్, విగ్రహ దాత వెంకటరెడ్డి, ఆయన కుమారుడు కార్తీక్, సిద్ధార్థలను అదుపులోకి తీసుకొని పోలిస్ స్టేషన్ కు తరలించారు. ఈ విషయంలో కొంతమంది పై కేసు నమోదు చేసినట్లు తెలుస్తుంది. విషయం తెలుసుకున్న ఒంగోలు వైసిపి ఇన్‌ఛార్జి చుండూరు రవిబాబు, వైసిపి నాయకులు డీఎస్పీ కార్యాలయంలోకి వెళుతున్న క్రమంలో పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం అనుమతి లేకుండా డిఎస్పి కార్యాలయంలోకి చొచ్చుకోవచ్చిన చుండూరి రవితో పాటు మరో 7 గురు వైసిపి నాయకులపై పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి 41 నోటీసులు అందజేసి విడుదల చేశారు. యువకుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

(తరువాయి 4లో...)




# పర్యావరణ పరిరక్షణకు సైక్లింగ్ ముఖ్య పాత్ర

## ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఆదివారం

## 'సండే ఆన్‌సైకిల్' కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రకాశం జిల్లా పోలీసులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 7)

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఆదివారం 'సండే ఆన్‌సైకిల్' కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్ని సైకిల్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఏ ఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆధునిక జీవన శైలిలో వాహనాలపై ఎక్కువగా ఆధారపడటం వల్ల వ్యాయామం తగ్గిపోతోందని, దాని ఫలితంగా అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు. రోజుకు కొంత సమయం సైక్లింగ్ చేస్తే, అది శారీరకంగా, మానసికంగా మనల్ని బలంగా ఉంచడమే కాకుండా, భవిష్యత్ తరాల కోసం మంచి వాతావరణాన్ని అందించడంలో కూడా సహకరిస్తుందని తెలిపారు. ప్రత్యేకించి పోలీస్ సిబ్బంది విధుల ఒత్తిడి వలన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అత్యంత ముఖ్యమని, వ్యాయామం ద్వారా శక్తి, స్థైర్యం పెరిగి ప్రజలకు మరింత సమర్థంగా సేవలందించగలమన్నారు. ప్రతి ఒక్కరినీ ఫిట్ ఇండియా లక్ష్యాన్ని సాధించడంలో భాగస్వాములుగా మారి, (తరువాయి 4లో...)

# భాద్రపద శుక్ల పౌర్ణమి ఆదివారం సంపూర్ణ చంద్రగ్రహణం 9.56 నిముషాలకి ప్రారంభమైంది... సంపూర్ణ చంద్రగ్రహణ దృశ్యమాలిక....



(ఉబ్బా అశోక్, షణ్ముఖ వెలుగు స్టాఫ్ ఫొటోగ్రాఫర్, ఒంగోలు)

# నిబంధనలు నిల్.... మద్యం ఫుల్....!!

## ఆన్‌లైన్‌లో ఆరుబయట అడ్డగోలుగా మద్యం అమ్మకాలు

## నిబంధనలకు నీళ్ళొదిలి సొమ్ము చేసుకుంటున్న వైన్ షాపుల యజమానులు

## ముడుపుల మత్తులో మౌనం వహిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు

## తూతూమంత్రంగా తనిఖీలు చేసి

## ప్రభుత్వ ఆదాయానికి తూట్లు పొడుస్తున్న ఎక్సైజ్‌శాఖ అధికారులు

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, సెప్టంబర్ 7)

నియోజకవర్గ కేంద్రం మైన ఎర్రగొండపాలెం పరిధిలో మద్యం విచ్చలవిడిగా అడ్డదారిలో బ్లాక్‌లో అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఒక్కొక్క కోటర్ అధిక ధరలకు మద్యం విక్రయిస్తు పేదప్రజల కష్టార్జితాన్ని దారుణంగా దోచేస్తున్నారు. అయిన తమకు ఏమీ తెలీనట్టు ఎక్సైజ్ శాఖ అధికారులు గప్ చుప్ గా ఉండి పోతున్నారు. ఇక ప్రభుత్వ లైసెన్స్ ఉన్న మద్యం దుకాణంలోనూ ఏటువంటి అనుమతులు లేకుండానే బహిరంగంగానే సిట్టంగ్‌లు ఏర్పాటు చేసి మద్యం విక్రయాలు ఎదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. యర్రగొండపాలెం పట్టణంలో మూడు లైసెన్స్ మద్యం దుకాణాలున్నాయి. వాటితో పాటు మండల కేంద్రానికి చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో మద్యం దుఖాణాలు అయినప్పటికీ అక్కడనుంచి హోటళ్ళకు కిరాణా షాపులకు విక్రయించి సొమ్ముచేసుకుంటున్నారు. అంతేకాకుండా పక్కనే ఉన్న పులలచెరువు మండల కేంద్రంలో మద్యం దుకాణాల్లోనూ సెట్టింగులు ఏర్పాటు చేసి మద్యం విక్రయిస్తున్నట్టు సమాచారం. అయితే మండలంలోని ఆర్ ఉమ్మడివరం, తెల్లగట్ల, గంగవరం. గ్రామాలల్లో టిఫిన్ హోటల్లోను కూల్డ్రింక్స్ షాపులల్లోను విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు



(తరువాయి 4లో...)

# నిబంధనలు నిల్... మద్యం ఫుల్...!!






జోరుగా సాగుతున్నాయి. ఇదంతా అధికారపార్టీ ప్రజా ప్రతినిధులు, టిడిపి ముఖ్యనాయకుల అండదండలతో ఎక్సైజ్ శాఖ నిఘా కళ్ళకు గంతలు కట్టుకోవడంతో ఊరూరా..వీధి వీధులలో మద్యం బెల్ట్ షాపులు వెలసి విచ్చలవిడిగా విక్రయాలు జరుగుతున్నాయి. యర్రగొండపాలెం మండల కేంద్రంలోనూ బెల్ట్‌షాపుల్లో మద్యం అమ్మకాలు విచ్చల విడిగా సాగుతున్నాయి. కూల్‌డ్రింక్, టిఫిన్ సెంటర్ల లోనూ మద్యం అమ్మకాలు సాగుతున్నాయి. ఓ వైపు కూటమి ప్రభుత్వం ఎక్కడైన పల్లెల్లో బెల్ట్‌షాపులు ఏర్పాటు చేస్తే వాటిపై ఉక్కు పాదం మోపుతుమని హెచ్చరిస్తున్నప్పటికీ, యర్రగొండపాలెం నియోజకవర్గం లో మాత్రం బెల్ట్‌షాపులు ఏమాత్రం లెక్కచేయకుండా కొనసాగించడం గమనార్హం.

**రాత్రి పగలు తేడాలేకుండా బ్రోకర్లను పెట్టి మద్యం విక్రయాలా..?**

పట్టణంలోని పుల్లలచెరువు, వినుకొండ ప్రధాన రహదారిలో ఉదయం మొదలుకోని అర్ధరాత్రివరకు కొంతమంది బ్రోకర్లను పెట్టి నడిరోడ్డుపైనే విచ్చలవిడిగా, బ్లాక్‌లో మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని ఆరోపణలు వినపడుతున్నాయి. అయినప్పటికీ, ఎక్స్ఛేంజ్ అధికారులు మాత్రం తమకు ఏమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. బయట అమ్మే వ్యక్తి ఒక్కో క్వార్టర్ పై రూ.50 అదనంగా వసూలు చేస్తున్నట్లు మందుబాబులు చెబుతున్నారు. దీనిలో సంబంధిత శాఖ ఎక్సైజ్ అధికారులకు ముడుపులు ముట్టుతున్నాయని బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి.

**మద్యం దుకాణాల్లోనే సిట్టింగ్‌లు.. :** మండల కేంద్రంలోని మద్యం దుకాణాల్లో ఏటు వంటి అనుమతులు లేకుండానే లైసెన్సు దుకాణాల చుట్టూ నిర్వాహకులు సిట్టింగ్ లు ఏర్పాటు చేసి ఇష్టారాజ్యంగా విక్రయిస్తున్నారు. ఇరువైపులా బల్లాలు వేసి సిట్టింగ్‌లు నిర్వహించడంతో పాటు అక్కడే అన్ని రకాల (నీరు, టచ్చింగ్, తదితర) మందుబాబులు తాగేందుకు తగిన సదుపాయాలు కలిగించి విక్రయాలు జరుపుతున్నారు.

**ఇంట్లో దొంగను వదిలేసి వీధిలో వారి కోసం వెతుకులాట..?**

ఇంట్లో దొంగని వదిలేసి వీధిలో వారి కోసం వెతుకులాడినట్టు అన్న సామెత లా ఈ సంబందీత ఎక్సైజ్‌శాఖ అధికారులు పనితీరు ఉంది. అవినీతి విక్రయాలు జరిగే సమయంలో వారు అందుబాటులో ఉన్నప్పటికీ, వారు తనిఖీల పేరుతో ఏదో ఒక మారుమూల గ్రామాలలో తనిఖీలు చేపడుతూ లేనటువంటి నాటుసారా బట్టీలపై మాత్రమే దాడులు చేస్తున్నారని వారిపై ప్రజల ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసలు దొంగను ఒదిలేసి లేనివాడికోసం పాకులాడినట్టు అసలు నాటు సారా బట్టీలే లేకపోయినా, కావాలనే ఎదోఒకటి సృష్టించుకోని తనిఖీలు చేస్తున్నామని చెప్పి ఉన్నతాదికారులకు చెప్పుకుంటున్నారని కూడా విమర్శలున్నాయి. ఎక్సైజ్‌శాఖ పరిధిలోని గ్రామాలలో విచ్చలవిడిగా బెల్టు షాపులు ఉంటే వారి వద్దకు దాడుల పేరుచెప్పి ముడుపులు తీసుకోని వెనుతిరిగి వస్తున్నారనే విమర్శలు గుప్పుమంటున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దుష్టి సారించి బెల్ట్‌షాపులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## వివాదాస్పదంగా మారిన వినాయక చవితి ఊరేగింపు వేడుక




అరెస్టు అయిన వారిలో చుండూరు రవిబాబు, పాలడుగు రాజీవ్, గోపిరెడ్డి వెంకట నారాయణ రెడ్డి, షేక్ ఇదాయిత్తుల, నాగరకంటి శ్రీనివాస్‌రావు, సుగాలి సాతులావత్ జై చంద్ర నాయక్, మేహగా సందీప్, చిట్టిముల కార్తీక్‌లు ఉన్నారు.









## సీనియర్ పాత్రికేయులు వలి సాహెబ్ సేవలు చిరస్మరణీయం

వార్తల విషయంలో సలహాలు, సూచనలు ఇస్తూ అనేక మంది విలేకరులను తయారు చేసి వారికి మార్గదర్శకునిగా నిలిచారని అన్నారు. అటువంటి వ్యక్తి ఈ రోజున మన మధ్య లేకపోవడం చాలా దురదృష్టకరమని కన్నీరు పెట్టుకున్నారు. వలి సాహెబ్ ఆశయాలని కొనసాగిద్దామని అన్నారు. అనంతరం వలి సాహెబ్ పేరు శాశ్వతంగా ఉండేలాగా పట్టణంలో స్మారక స్తూపం, విలేకరులకు ప్రభుత్వం నుండి ఇంటి స్థలాలు, ప్రెస్ క్లబ్ నిర్మాణం కొరకు స్థలం మంజూరు చేయించుకోని వాటికి వలి సాహెబ్ పేరు పెట్టుకోవాలని తీర్మానం చేసి నియోజకవర్గ విలేకరులు అందరూ సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకుడు టి సిహెచ్ చెన్నయ్య, ఆర్యవైశ్య నాయకుడు డాక్టర్ చీదేళ్ల నాగేశ్వరరావు, బాష, పాశం వెంకటేశ్వర్లు, సీనియర్ పాత్రికేయులు నంద్యాల పార్థ సారథి, బంక శ్రీనివాసరావు, కృపాదానం, ప్రకాష్, ఏడుకొండలు, బాజి, రసూల్ ఖాన్, సర్దార్, శేఖర్, వలి, రియాజ్, శంకర్, చంద్రశేఖర్‌రెడ్డి, పురుషోత్తం, కిష్టయ్య, ఉప్పాలపాటి ఏసోబు, వెంకట్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, కొటేస్, కరుణాకర్, నగేష్, ఖాజా వలి, శేషు, యర్ర గురవయ్య, ఏసోబు, మరియదాసు, పొట్టి రవి, లాలూ, సుభాష్, బాలు, రహంతుల్లా, అంజి, అనిల్, నాసర్‌వలి, సుబ్బారెడ్డి, ఎన్‌వి రెడ్డి, నాగేష్, కోటేశ్వరరావు, నూనె ప్రసాద్, దయాకర్, మనీ, ఖలీల్, సమీముల్లా, మల్లి, శేషగిరి, అశోక్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, లక్ష్మిరెడ్డి, యేసుబాబు, గౌస్, బషీర్, నియోజకవర్గంలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురంతకం, పెద్ద దోర్నాల మండలాల విలేకరులు, వలి సాహెబ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.











## పర్యావరణ పరిరక్షణకు సైక్లింగ్ ముఖ్య పాత్ర






ప్రతిరోజూ కొంత సమయాన్ని వ్యాయామానికి కేటాయించాలన్నారు. అనంతరం మానసిక ఉల్లాసం కోసం వ్యాయామ సాధనలో భాగంగా నృత్య సాధన చేశారు. శరీరానికి రోజు వారీ ఒత్తిడి అధిగమించేందుకు ప్రతి రోజూ నృత్య వ్యాయామం చేయడం ఎంతో అవసరమని, దీనితో శరీరంలోని అన్ని భాగాలు పూర్తి కదలికలతో సదా చురుకుగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ కె శ్రీనివాసరావు, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామరెడ్డి, సురేష్, ఆర్ ఎస్ఐలు ప్రసాద్, రవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# భాద్రపద శుక్ల పౌర్ణమి ఆదివారం సంపూర్ణ చంద్రగ్రహణం 9.56 నిముషాలకి ప్రారంభమైంది...

## సంపూర్ణ చంద్రగ్రహణ దృశ్యమాలిక....










(ఉబ్బా అశోక్, షణ్ముఖ వెలుగు స్టాఫ్ ఫోటోగ్రాఫర్, ఒంగోలు)



# రామాయణ కథలను చెప్పేద్దాం...

## బాలవిహార్ శిక్షణ తరగతుల్లో చిన్నారుల ప్రతిభ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 7)

శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం గో క్షేత్ర భవనంలో ఆదివారం నిర్వహించిన శ్రీగిరిబి చిన్మయ బాల విహార్ శిక్షణా తరగతులలో చిన్నారులు రామాయణ కథలను, పాత్రల పేర్లను అలవోకగా తెలియ చెబుతూ గోవింద నామాలను పఠిస్తూ, రామాయణం బొమ్మల పుస్తకంలోని పాత్రలకు రంగులు అద్దుతూ తమలోని సృజనాత్మక ప్రతిభను బాహ్య ప్రపంచానికి చాటి చెబుతూ అందరిని ఆశ్చర్యచకితులను చేస్తున్నారు. చిన్మయ మిషన్ నిర్వాహకులు పవిత్ర చైతన్యతో పాటు పలువురు ప్రబోధకులు ఎంతో శ్రద్ధతో చిన్నారులకు పురాణ పాత్రలను, భగవద్గీత శ్లోకాలు పరిచయం చేస్తూ వారిని నవతరం ఆధ్యాత్మిక వారధులుగా తీర్చి దిద్దుతున్నారు. ప్రతి ఆదివారం శ్రీగిరి దేవస్థానం గో క్షేత్ర భవనం రెండవ అంతస్తులో ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకు జరిగే శిక్షణ తరగతులలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ధర్మకర్తల మండలి నిర్వాహకులు కోరారు.





# నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

## జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 7)

సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ తమీమ్ అన్సారియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ మందిరంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్)అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల,డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం.ఏపీ.జీవోవి.ఇన్ వెబ్సైట్ నందు కూడా వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. అలాగే వారి యొక్క అర్జీల నమోదు, నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



# గ్రహణం కారణంగా శ్రీగిరి ఆలయం మూసివేత

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 7)

చంద్ర గ్రహణం కారణంగా ఒంగోలులోని శ్రీ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని ఆదివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి మూసి వేశారు. చంద్ర గ్రహణం ఆదివారం రాత్రి 9.50 లకు ప్రారంభమై 1.31 వరకు ఉంటుందని ఉంటుందని వెల్లడించారు. ఆలయ శుద్ధి అనంతరం సోమ వారం ఉదయం 7 30 గంటల నుండి భక్తులను శ్రీవారి దర్శనానికి అనుమతించడం జరుగుతుందని శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి తెలిపారు.



వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
6 | 08.09.25 ఆదివారం

# విశాఖలో జరిగే సిఐటియు 18 అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 7)**

2025డిసెంబర్ 31నుండి 2026 జనవరి 4 వరకు సిఐటియు అఖిలభారత 18 మహాసభలు మొదటిసారిగా ఆంధ్ర రాష్ట్రంలో జరుగుతున్నాయని సిఐటియు నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కే అజయ్ కుమార్ తెలిపారు. ఉలవపాడు లో కరేడు ర్యాంపులో గల పిటిపి స్టాప్ , వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) జనరల్ బాడీ సమావేశం ఆదివారం ఉదయం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే. అజయ్ కుమార్ మాట్లాడారు. ఈ నెల నుండి మన నెల్లూరు జిల్లా లో ప జరిగే సిఐటియు మండల, జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. జనవరి 4న విశాఖ ఆర్. కే బీచ్ లో జరిగే భారీ కార్మిక బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో కార్మికులు హాజరు కావాలని కోరారు ఫ్యాక్టరీల్లో కార్మిక శాఖ జిల్లా స్థాయి అధికారులు ప్రతినెలా వచ్చి తనిఖీలు నిర్వహించి, కార్మికులకు కల్పించాల్సిన కనీస సౌకర్యాల గురించి యాజమాన్యాన్ని ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. 200 మంది కార్మికులు ఉండే పరిశ్రమలలో వాహన సౌకర్యం కల్పించాల్సి ఉండగా పిటిపి ఫ్యాక్టరీలో అది అమలు కాలేదని అన్నారు. ఈఎస్ఐ సౌకర్యం లేదన్నారు. పొగాకు త్రేస్సింగ్ ప్లాంట్ లో పనిచేసే కార్మికులకు ఊపిరితిత్తుల వ్యాధులతో అనేకమంది ఇబ్బంది పడుతున్నారని, కొంతమంది మరణించారని, వారి ఆరోగ్యం కార్మికుల ఆరోగ్యంపై యాజమాన్యానికి శ్రద్ధ లేదన్నారు. కార్మికులకు రక్షణ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఫెస్టివల్ అడ్వాన్సు, సంవత్సరానికి రెండు జతలు బట్టలు ఇవ్వాల్సి ఉండగా, ఇవ్వటం లేదని పేర్కొన్నారు. జనరల్ బడిలో కార్మికులు చెప్పిన సమస్యలపై యాజమాన్యంతో చర్చించి పరిష్కారానికి పూనుకుంటామన్నారు. వేదిక పైన ఆ యూనియన్ గౌరవాధ్యక్షులు, సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్, యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు సవరం శ్రీనువాసులు, గంజి శ్రీనువాసులు, వర్కింగ్ ప్రెసిడెంట్ పి మస్తాన్ బి, ఆఫీస్ బేరర్లు, కార్మికులు పాల్గొన్నారు.

# మండల వెంకట కృష్ణారావు శతజయంతి వేడుకల్లో ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 7)**

చెన్నైలో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక భవన నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన స్వర్గీయ మండల వెంకట కృష్ణారావు శతజయంతి వేడుకల్లో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భవనంలో ఉన్న లైబ్రరీ ఆధునీకరణ, భవన మరమత్తుల నిమిత్తం మాగుంట శ్రీనివాసులురెడ్డి రూ.5 లక్షల రూపాయల సొంత నిధులను కేటాయించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, కమిటీ చైర్మన్ కాకుటూరి అనిల్ కుమార్‌రెడ్డి, కమిటీ కార్యదర్శి, కోశాధికారి ద్రావిడ దేశం వి కృష్ణారావు, ప్రముఖ సినీ రచయిత భువనచంద్ర, డాక్టర్ సీఎం కే రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయం

## క్విస్ కాలేజ్ చైర్మన్ నిడమానూరు నాగేశ్వరరావు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 7)**

పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిరక్షణలో డాక్టర్ చాపల వంశీకృష్ణ సేవలు అభినందనీయమని క్విస్ కాలేజ్ చైర్మన్ నిడమానూరి నాగేశ్వరరావు తెలియజేశారు. శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ పార్క్ ఆవరణలో ఆదివారం ఉదయం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ ఎముకలు, కీళ్ల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ తెలియజేశారు. ప్రతి నెల మొదటి ఆదివారం వాకర్ ఆరోగ్య సంరక్షణలో భాగంగా చెన్నకేశవ స్వామి లేఅవుట్, ఎన్టీఆర్ పార్క్ ఆవరణలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో భాగంగా ఆదివారం జరిగిన ఈ వైద్య శిబిరంలో సుమారు 287 మందికి ఉచితంగా బిపి, షుగర్, ఈసీజీ, ఎముకల పట్టుత్వ పరీక్ష, పల్సాక్షి మీటర్ పరీక్షలు , పాదాల నరాల స్పర్శ పరీక్ష ఉచితంగా నిర్వహించారు. ప్రముఖ ఎముకలు ,కీళ్ల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ గారిచే మోకాళ్ళ నొప్పులు ఉన్నవారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేయవలసిన వ్యాయామాల గురించి వైద్య సలహాలు, సూచనలు అందజేయడం జరిగింది. సంపూర్ణ శారీరక, మానసిక ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ రోజూ పది వేల అడుగులు నడవాలని సూచించారు. ప్రతిరోజు 45 నిమిషాలు వ్యాయామం చేయడం వలన శారీరకంగా, మానసికంగా ఆరోగ్యకరంగా ఉండవచ్చని,వ్యాయామం ఎక్కువగా కండరాలను, రక్త ప్రసరణ వ్యవస్థను మెరుగు పరచడానికి, అధిక బరువు తగ్గించుకోవడానికి, మానసిక ఉల్లాసం పెంపొందించుకోవడానికి ఉపయోగపడుతుందని అలాగే క్రమం తప్పకుండా చేసే వ్యాయామం వలన మన శరీరపు వ్యాధినిరోధక శక్తి పెంపొందుతుందని, గుండెకు సంబంధించిన వ్యాధులు, స్థూలకాయం, మధుమేహం వంటి వ్యాధులు రాకుండా నిరోధిస్తుందని తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో వైద్య సేవలు పొందిన వారికి శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు నెలరోజులపాటు ఉచిత ఓపి, పరీక్షల నందు రాయితీ తో కూడిన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలియజేశారు. చిన్న పిల్లల లో సీజనల్ వ్యాధులు ప్రభలుతున్న కారణంగా సెప్టెంబర్ 30వ తేదీ వరకు ఉచిత ఓపి, పరీక్షల మీద రాయితీతో డాక్టర్ నరహరి వెంకట సుస్మిత ఎండీ ఆధ్వర్యంలో వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలియజేశారు.



ప్రతినెల మొదటి గురువారం శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు అన్ని మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలకు ఉచితంగా ఓపి, బిపి షుగర్, ఈసీజీ, థైరాయిడ్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు స్కానింగ్, ఎముకల పట్టుత్వ సాంద్రత పరీక్ష, ఊపిరితిత్తుల సామర్థ్యపు పరీక్ష, యూరిక్ ఆసిడ్, పాదాల నరాల స్పర్శ పరీక్ష ఉచితంగా చేయబడును అని తెలియజేశారు. ప్రకాశం జిల్లా ప్రజలు ఈ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన ఎన్టీఆర్ పార్క్ అధ్యక్షులు కుర్రా భాస్కరరావుకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో సాధారణ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ కొప్పోలు సామిత్ర పల్లవ్, మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ గోపి, అనిల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బొల్లాకు అభినందనల వెల్లువ



**(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టంబర్ 7)**

పామూరు మండల తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులు బొల్లా నరసింహారావుని జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ ఏజెంట్లు, మాజీ వార్డు సభ్యులు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొని బొల్లాకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# రాజకీయ జోక్యంతో అట్రాసిటీ చట్టం నిర్వీర్యం

## ఎస్సీ, ఎస్టీలపై కౌంటర్ కేసులతో బెదిరింపులు

## కెవిపిఎస్ అట్రాసిటీ బాధితులు - న్యాయ వాదుల ముఖా ముఖి










(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 7)

మితిమీరిన రాజకీయ జోక్యంతో ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ చట్టం అబాసుపాలవుతున్నట్లు, బాధితుల పై కౌంటర్ కేసులు బనాయించి బెదిరింపులకు పాల్పడుతున్నారని పలువురు న్యాయవాదులు ఆవేదన వ్యక్తం చేశారు.కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు స్థానిక ఎల్ బిజి భవన్ లో ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ బాధితులతో న్యాయవాదుల ముఖాముఖీ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు న్యాయవాది అట్లూరి రాఘవులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి రఘురామ్, తిరుపాలు ఏర్పాటు చేసిన కార్యక్రమం యొక్క ఉద్దేశాన్ని వివరించారు. బాధితులు అట్రాసిటీ కేసుల పట్ల అవగాహన పెంచుకోవాలని, ప్రభుత్వం ఆర్థిక సాయంతో పాటు న్యాయ సహాయం అందిస్తుందని వీటిపై పూర్తి సమాచారం కోసం, కేసు అనంతరం ఏ విధంగా వ్యవహరించాలో బాధితులకు అవగాహన కల్పించడానికి రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కల్పించడానికి ప్రకాశం,బాపట్ల, నెల్లూరు, తిరుపతి జిల్లాలకు చెందిన బాధితులతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వారు ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టి కేసులకు నిర్దేశించిన కోర్టుల్లో సాధారణ కేసులుకూడా విచారణ చేపట్టడం వల్ల అట్రాసిటీ కేసుల పరిష్కారంలో తీవ్ర జాప్యం జరుగుతోందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.బాధితులు ప్రభుత్వ లాయర్ తో పాటు జిల్లా కలెక్టర్ ను సంప్రదించి నచ్చిన ప్రైవేట్ లాయర్ ను నియమించుకునే వెసులుబాటు ఉన్నట్లు వివరించారు. కేవీపీఎస్ ఇటువంటి కార్యక్రమం చేపట్టడం పట్ల నిర్వాహకులను న్యాయవాదులు అభినందించారు. హై కోర్టు న్యాయవాది షేక్ కరీముల్లా మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన చట్టాలను కొన్ని శక్తులు అడ్డుకుంటున్నాయని, రాజ్యాంగం కల్పించిన హక్కులను ఉపయోగించుకోలేక పోతే అన్ని అవయవాలు ఉండిన వికలాంగులవలె జీవించవలసి వస్తుందన్నారు. మతతత్వ రాజకీయాలతో, చట్టాలను నీరుకారుస్తున్న శక్తులను ఎదిరించి రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. వాడవాడ లా అవగాహన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. వివక్షతను వ్యతిరేకించే గొంతుకలకు అండగా నిలుస్తామన్నారు. మరో న్యాయవాది అడ్డగబొట్టు సుధాకర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టి కేసులకు నిర్దేశించిన కోర్టుల్లో అన్ని కేసులు విచారణ చేపట్టడం అట్రాసిటీ కేసులు పరిష్కారం లో జాప్యం చోటుచేసుకుంటున్నట్లు తెలిపారు. అట్రాసిటీ కేసులు పట్ల అవగాహన అవసరం అన్నారు. తప్పుడు కేసులుగా నోటీసులు ఇచ్చినప్పుడు బలమైన రుజువు ఉంటే చెలెంజ్ కేసు నమోదు చేసుకోవచ్చన్నారు. డికొల్లీ ఏడుకొండలు మాట్లాడుతూ ఫిర్యాదు చేసేటపుడు, ఛార్జ్ షీట్ పెట్టేటపుడు ఫిర్యాది జాగ్రత్త వహించాలని సూచించారు. ఎండి యాసిన్ మాట్లాడుతూ రాజకీయాలు అట్రాసిటీ కేసులకు తీవ్ర ఆటంకంగా మారాయన్నారు. పోలీస్ కేసు తీసుకోని పరిస్థితి లో వెంటనే జిల్లా ఎస్పీకి రిజిస్టర్ పోస్టు ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కేసుల్లో కలెక్టర్ చైర్మన్ గా వ్యవహరిస్తారని, డిఎస్పీ స్థాయి అధికారి విచారణ చేపట్టి రెండు నెలల్లో పరిష్కారం చూపాలన్నారు.డి. హరిబాబు మాట్లాడుతూ 1989 లో రూపొందిన అట్రాసిటీ చట్టం అమలులో పాలకులు నిరుకారుస్తున్నారని ఆరోపించారు. వాస్తవంగా ఈ చట్టం కింద కేసు నమోదు అయితే బెయిల్ రాదని, అయితే పోలీసులు రాజకీయ వత్తిళ్ల తో స్టేషన్ బెయిల్ ఇచ్చే సెక్షన్లు నమోదు చేసి చట్టాన్ని నీరు కారుస్తున్నారని దుయ్యబట్టారు. సుధీర్ మాట్లాడుతూ అట్రాసిటీ కేసులో వెంటనే అరెస్టు చేసి రిమాండ్ కు పంపాలని చట్టం నిర్దేశించగా కౌంటర్ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. వి గ్రేస్ కుమారి మాట్లాడుతూ పోలీస్ లు సెక్షన్లు మార్చి అగ్రవర్ణాల వారికి అనుకూలంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపించారు. బడుగు రూపేష్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లు అధికార పార్టీలకు అడ్డాగా మారినట్లు ఆరోపించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు బాధితులకు న్యాయవాదులు పలు సూచనలు చేశారు. తాము ఎటువంటి లాభాపేక్ష లేకుండా ఉచితంగా న్యాయ సేవలు అందిస్తామని, బాధితులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా కెవిపిఎస్ అధ్యక్షులు రఘురామయ్య, జిల్లా ఉపాధ్యక్షులు నాగయ్య, ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు వి మోజేష్, టి రామారావు, కత్తి యోబు, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, తిరుపతి జిల్లాలకు చెందిన అట్రాసిటీ బాధితులు, కెవిపిఎస్ కార్యకర్తలు, యువ లాయర్ డి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో అమ్మబోతే అడవి.. కొనబోతే కొరివి

## వైసిపి ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త చుండూరి రవిబాబు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 7)

కూటమి ప్రభుత్వంలో అమ్మబోతే అడవి.. కొనబోతే కొరివి అన్నట్టుగా మారిందని వైసిపి ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త చుండూరి రవిబాబు అన్నారు. ఒంగోలులోని వైసిపి జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పలువురు వైసీపీ ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ధరలు అధికంగా పెరిగాయని విమర్శించారు, సబ్సిడీకి దొరికే యూరియాను బ్లాక్ మార్కెట్ కు తరలించి అధిక ధరలకు విక్రయిస్తున్నారు అని మాజీ మంత్రి మేరుగ నాగార్జున ఆరోపించారు,గత వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు భరోసా కేంద్రాలను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు, ఎరువుల బ్లాక్ మార్కెట్ ను నిరసిస్తూ ఈనెల 9వ తేదీన అన్ని నియోజకవర్గాలలో అన్నదాత పోరు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలియజేశారు, అనంతరం అన్నదాత పోరు పోస్టర్ ను ఆవిష్కరించారు. ప్రభుత్వ వైద్యశాలలను కార్పొరేటికరణ చేయడం పట్ల మాజీ మంత్రి మెరుగు నాగార్జున మండిపడ్డారు, పేద ప్రజల ఆరోగ్య కోసం నాడు ప్రభుత్వ వైద్యశాలలను అందుబాటులోకి తీసుకువస్తే నేడు కూటమి ప్రభుత్వం వాటిని శక్తులకు కట్టబెట్టడం ఏమిటని ప్రశ్నించారు, కూటమి ప్రభుత్వానికి ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదని విమర్శించారు, ప్రభుత్వ ఆసుపత్రుల ప్రైవేటీకరణ ఆలోచన విధానాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పార్టీ జిల్లా పరిశీలకులు బత్తుల బ్రహ్మానంద రెడ్డి, నగర అధ్యక్షులు కటారి శంకర్, కె.వి.రమణారెడ్డి, వై వెంకటేశ్వరరావు, నగరికంటి శ్రీనివాసరావు,రొండా అంజిరెడ్డి, మన్నె శ్రీనివాసులు , జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.







# పోషకాహారమే మన ఆరోగ్యానికి పునాది

## మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 7)

పోషకాహారమే మన ఆరోగ్యానికి పునాదని ఆరోగ్యకరమైన జీవితం కోసం సరైన ఆహారం తీసుకోవాలని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. జాతీయ పౌష్టికాహార వారోత్సవాలు సందర్భంగా ఆదివారం కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ సమీకృత బాలికల వసతి గృహంలో బంగారు బాల్యం కమిటి, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వసతిగృహ సంక్షేమ అధికారి చంద్ర కుమారి అధ్యక్షతన బాలికలకు పౌష్టికాహారం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సమతుల్య ఆహారం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం. పోషకాహార లోపాన్ని తగ్గించడం, ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రోత్సహించడమే ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు.పిల్లలు ఎదుగుదల బాగుంటే వారి భవిష్యత్ బంగారంగా ఉంటుందని అన్నారు.ముఖ్యంగా పోషకాహార విషయంలో తప్పనిసరి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పిల్లల శరీరం మెదడు పనితీరు బాగుండి చదువుల్లోనూ ఆటపాటల్లోనూ ధీటుగా నిలవడానికి పోషకాహారం ఎంతో మేలు చేస్తుందని పోషకాహారం పై అవగాహన కలిగించారు. పోషికాహారం లోపం సమస్యలకు విరుగుడుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న పిల్లల కొరకు పోషణ అభియాన్ ఐసిడిఎస్, పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకం లాంటివి అమలు చేస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్యం పట్ల అవగాహన,జీవన విధానం,పరిసర పరిశుభ్రత,సురక్షిత తాగునీరు పోషికాహారలోపల కలిగే దుష్ప్రభావాలు లాంటి అంశాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో బంగారు బాల్యం కమిటి సభ్యులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, జిఎస్ అండ్ జిడికె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, విజేత కాలేజీ డైరెక్టర్ అరుణోధర్, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ బొట్టు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా అటవీశాఖ పోస్టుల స్క్రీనింగ్ పరీక్షలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 7)

అటవీ శాఖలోని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేసేందుకు ఆదివారం నిర్వహించిన స్క్రీనింగ్ టెస్ట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా రెవెన్యూ అధికారి బి చిన ఓబులేసు తెలిపారు. ఈ పరీక్షలు జరిగిన ఒంగోలు నగరము, దాని శివారు ప్రాంతాల్లోని 10 కాలేజీలను ఆయన సందర్శించారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ పోస్టులకు దరఖాస్తు చేసిన 7052 మందిలో 5642 మంది హాజరయ్యారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టులకు దరఖాస్తు చేసిన 1153 మందిలో 901 మంది పరీక్ష రాశారు. ఆఫ్ లైన్ పద్ధతిలో ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలూ ఈ పరీక్షలు జరిగాయి. పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తున్న సమయంలో డీఆర్వోతో పాటు ఒంగోలు అర్బన్ తహసిల్దార్ పి మధుసూదనరావు, ఇతర అధికారులు ఉన్నారు.

# ఎరువుల బ్లాక్ మార్కెట్ పై రైతన్న పోరుబాట పోస్టర్ ఆవిష్కరణ



(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, సెప్టెంబర్ 7)

ఎరువులు కోసం రైతన్నల పడుతున్న అగచాట్లకు వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో 9వ తేదీన ఒంగోలు ఆర్డిఓ ఆఫీస్ వద్ద నిర్వహిస్తున్న పోరుబాట కార్యక్రమానికి మండలంలోని రైతులంతా హాజరుకావాలని వైసిపి మండల కన్వీనర్ ఇనుకొల్లు సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక రామాలయం వద్ద పోరుబాట కోసం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలోనూ, రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచడం లోనూ కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు దారుకు మల్లి గోవిందరెడ్డి, ఇనుకొల్లు మాదిరెడ్డి, బసిరెడ్డి, సూరే నరసింహారెడ్డి, సన్నపురెడ్డి పెద్దిరెడ్డి, వాక వీరనారాయణరెడ్డి, ఇనుకొల్లు వెంకారెడ్డి, కొండూరి చెంచిరెడ్డి, ఉప్పుగల్లు ఓంకారం, ఇనుకొల్లు శేశిరెడ్డి, ఇండ్ల నరసింహం, మారెడ్డి నరేంద్ర, కొండూరి సుధాకర్, కొండూరి సుబ్బారెడ్డి, సూరే రామిరెడ్డి, దేవరపల్లి కృష్ణారెడ్డి, దేవరపల్లి శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# భీమవరం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఘనంగా టీచర్స్ డే కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 7)

మండల పరిధిలోని భీమవరం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు వినూత్నంగా సెల్ఫ్ గవర్నెన్స్ ద్వారా పాఠశాలను నిర్వహించి ఘనంగా టీచర్స్ డే ను విద్యార్థులు నిర్వహించారు. మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన బయాలజీ టీచర్ మేడికొండ భాస్కర్‌ను ప్రధానోపాధ్యాయులు బండి సుబ్బారావు, స్టాఫ్, సిబ్బంది, విద్యార్థులు సత్కరించారు. అనంతరం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బండి సుబ్బారావు ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయ దినోత్సవాన్ని వినూత్నంగా జరిపారు. విద్యార్థులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉపాధ్యాయుల పాత్రలలో పాఠశాలను నిర్వహించడం, విద్యార్థులకు పాఠాలను బోధించారు. ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసి నిర్వహించిన సభా కార్యక్రమంలో మొదటగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఆయన సేవలను కొనియాడారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానించి బహుమతులను అందజేశారు. తర్వాత గౌరవ ప్రధానోపాధ్యాయులు బండి సుబ్బారావు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన బయాలజీ టీచర్ మేడికొండ భాస్కర్ ను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు టి శివరావు, దార్ల అంకయ్య, వి శ్రీధర్, ఎస్ డి మస్తాన్‌వలి, జి హేమలత, ఏ చిట్టిబాబు, కే సుబ్బారావు, సిబ్బంది హనుమంతరావు, బుజ్జయ్యలు పాల్గొనగా కార్యక్రమాన్ని మేడికొండ భాస్కర్ పర్యవేక్షించారు. చివరిగా ప్రధానోపాధ్యాయులు బండి సుబ్బారావు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన విద్యార్థులను అభినందించి స్వీట్స్ అందజేయడంతో కార్యక్రమం ముగిసింది.







# మండల ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 7)

గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో గురుపూజోత్సవ కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి2 పోలా నాగభూషణ్ రెడ్డి అధ్యక్షతన, మండల విద్యాశాఖ అధికారి1 అశ్వినీ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక రెడ్డి హాజరయ్యారు. మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పని చేయుచున్న 25 మంది మండల ఉత్తమ ఉపాధ్యాయులను, జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయునిగా ఎంపికైన సిద్దేశ్వర శర్మ ను, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా గత సంవత్సరం ఎంపికైన డాక్టర్ మొర్రి. పిచ్చయ్యను మెమొంటోతో, ప్రశంసా పత్రంతో,దుశ్శాలువతో, పూలమాలతో ఘన సన్మానం చేశారు. శాసనసభ్యులు అశోక రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా చేసే బాధ్యత ఉపాధ్యాయులు మీద ఉందని, విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలను, సామాజిక స్పృహను కలిగించే విధంగా విద్యాబోధన చేయాలని తెలిపారు. గురు- శిష్యుల సంబంధం పవిత్రమైందని, సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర ఉన్నతమైందని ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి. పిచ్చయ్య మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి మెమొంటోలను, ప్రశంసా పత్రాలను, దుశ్శాలువలను పూలమాలను సమకూర్చడం జరిగినది. అనేక సాంస్కృతి కార్యక్రమాలు విద్యార్థుల చేత నిర్వహించారు. ఉపాధ్యాయులకు ఆటల పోటీలు పెట్టి దాతల సహకారంతో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బాలయ్య, కంబం మార్కెట్ యార్డ్ చైర్మన్ భూపాల్ రెడ్డి, గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ రమణ, బిజెపి నాయకులు రమేష్, గిద్దలూరు సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు బాలీశ్వరయ్య, మండల పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, మండలంలోని ఉపాధ్యాయ యూనియన్ నాయకులు పిచ్చయ్య, నారాయణ, కబీర్, ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేశారు.







On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com